# అనంతం

పోతుబరి వెంకటరమణ

**తొలకరి చినుకుకు పులకరించిన భూదేవి మట్టివాసన వెదజల్లుతోంది.**

మేఘాల మేలిముసుగు తొలగిన ఆకాశం చుక్కల్ని వమనం చేసుకుంటోంది.

ఉదయం నుండి వీచిన వడగాడ్పుకు ఉడికిపోయిన శరీరాలు చల్లని పిల్లతెమ్మరలో సేదదీరుతున్నాయి.


ఆ గుడిసెలో -

గ్రుడ్డి దీపం ముందు నిద్రతో కూరుకుపోతున్న కళ్లను బలవంతంగా తెరచుకొని పుస్తకాన్ని తదేక దీక్షతో చదువుతున్నాడు అనంతం.

ఆ ప్రక్కనే కర్రలతో ఏవో బొమ్మలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడు నారాయణ పోలియోతో చచ్చుబడిన కాళ్లను వెనక్కి మడచి కూచొని.

ఉన్నట్టుండి గుడిసె తలుపు కిర్రుమంది.

లక్ష్మమ్మ కొంగుతో గిన్నెను కప్పుకుంటూ వచ్చింది నీరసంగా.


Saraswata Niketanam, Acc. No. Vetapalem

దీపం బుడ్డీ దగ్గర పుస్తకాలతో తంటాలుపడుతున్న అనంతాన్ని ఒక్క క్షణం రెప్పవాల్చకుండా చూసింది.

ఆ వాలని కనురెప్పల వెనుక తను అనంతం చుట్టూ నిర్మించుకున్న స్వప్న సౌధాలన్నీ ఒక్క క్షణం తళుక్కున మెరిసాయి.

అంతలోనే - పీక్కుపోయిన ఆ మొహం, లోతుకు పోయిన కళ్లు, రేగిపోయిన జుత్తుతో వడలిపోయిన తోటకూరకాడలా ఉన్న అనంతాన్ని చూడగానే ఆమె కడుపులో చెయ్యి పెట్టి కెలికినట్లయింది. 'తడిబట్టని పిండేస్తున్నట్లుగా' మనసు బాధతో మెలితిరిగిపోతోంది.

"బాబూ" అంటూ ప్రక్కనే కూలబడి తలను ఆప్యాయంగా నిమిరింది. రెండు కన్నీటి బొట్లు ఆ తల్లి కళ్లనుండి

రాలి అనంతం తలలో పడి ఇంకిపోయాయి.

"అమ్మా! ఎందుకమ్మా ఇంకా ఆ కన్నీరు? మన కష్టాలన్నీ తీరిపోయే రోజు దగ్గరకొచ్చేసింది. రేపటితో నా పరీక్షలు పూర్తయిపోతాయి. నేను తప్పకుండా మంచి మార్కులతో పాసవుతాను. ఆ తరువాత మంచి ఉద్యోగం దొరుకుతుంది. మన కష్టాలన్నీ తీరిపోతాయి" అంటూ తల్లి కన్నీటిని తుడిచాడు అనంతం.

తల్లితో అన్నయ్య ఆ మాటలు అంటున్నప్పుడు ఆ ప్రక్కనే ఉన్న నారాయణ కళ్లలో ఏదో వెలుగు.

"అమ్మా! అన్నయ్యకు ఉద్యోగం వస్తే నాకాలు అపరేషన్ చేయిస్తాడు కదూ? అపుడు...అపుడు... మరేమో నేను కూడా అందరిలా నడవగలను కదమ్మా" అన్నాడు నారాయణ చేతిలో రూపుదిద్దుకొంటున్నా బొమ్మ కాలు సవరిస్తూ.

"అలాగే లేరా" నవ్వుతూ తను తెచ్చిన వరన్నం ముద్దలు అనంతం నోటి కందించసాగింది.

అనంతం ఊహలలో భవిష్యత్తు అందమైన గాజు బొమ్మలా రూపు దిద్దుకుంటోంది.

మరికాసేపటికి లక్ష్మమ్మ, నారాయణ ఇద్దరూ ఉదయం ఉడకేసిన అంబలితో కడుపు నింపుకొని పక్కలపై మేనులు వాల్చారు.

నీటిబుడగ పాన్పుపై కలల కౌగిలి చిట్లిపోవడం ఎంతసేపని?

అనంతం ఊహాలోకం ఛిద్రువలై- శత సహస్ర శకలాలై- కాలుతున్న పెనంపై నీటి బిందువులా- ఆవిరైపోడానికి ఎక్కువకాలం పట్టలేదు.

చదువుకున్న పాఠాలలో అందంగా ఊరించిన అవకాశాలే స్వార్థపరుల చేతుల్లో ఎంత గమత్తుగా మారిపోతాయో- తనలాంటివారి జీవితాలలో ఎలా విషాగ్ని కీలలు రగిలిస్తాయో- తను చదువుకున్న చదువుకి, ఇపుడు తను చూస్తున్న లోకానికి మధ్య ఎంత అగాధముందో తెలుసుకొనే లోగానే ఉన్న ఒక్కగానొక్క పూరిగుడిసె కూడా ఇంటర్వ్యూల స్వర్గసీమల్లో మాడి మసై పోయింది.

ఏ తల్లినైతే తన రెక్కల నీడలో అలయం కట్టి ఆ గర్భగుడిలో దేవతలా ప్రతిష్ఠించాలనుకున్నాడో- ఆ కన్నతల్లి రెక్కల ముక్కలతోనే ఇంకా తన కడుపునింపుకోవడం అనంతానికి మరీ దుర్భరవేదనను కలిగిస్తోంది.

ఏనాటికైనా అన్నయ్య మంచి ఉద్యోగంచేసి తన కాళ్ళకు ఆపరేషన్ చేయిస్తాడు అని ఊహాలోకాలు నిర్మించుకొంటున్న నారాయణని తల్చుకొంటుంటే- తన అశక్తతకి, అసమర్థతకి తనమీద తనకే అసహ్యం కలుగుతోంది.

అందుకే.... అందుకే...

ఇంకా ఆ దేవతకు భారం కాలేక-

ఆ తమ్ముని కళ్ళలోని నిరాశానీడల్ని చూడలేక- స్థిరమైన ఉద్యోగం సంపాదించుకొన్న తరువాతగాని తిరిగి యింటి ముఖం చూడకూడదని దృఢంగా నిర్ణయించుకొని గడపదాటాడు.

అప్పటినుండి మొదలైంది అనంతం జీవితంలో అనంతమైన సంగ్రామం-

పదును కత్తిమీద జీవనయానం -

అంతే -

రోజుల్ని నెలలు, నెలల్ని సంవత్సరాలు మింగేస్తున్నాయి. కానీ అనంతం ఆశ ఆశలాగానే ఉండిపోయింది.

నుదుటమీద బాధారేఖల్ని గీస్తూ గీస్తూ విసిగిపోయిన ఆ విధాత పొరపాట్న ఎక్కడో ఓ అదృష్ట రేఖనికూడా గీసేసినట్లున్నాడు.

అందుకే గామోసు ఆ అపాయింట్‌మెంట్ ఆర్డర్!

అసలిప్పటికీ తనకి ఆశ్చర్యమే - 'కేవలం అప్లికేషన్ పెట్టగానే అపాయింట్ ఆర్డర్ పంపించేసే స్థితికి దేశం ఎప్పుడు ఎదిగిపోయింది?'-అని.

లేకపోతే -

యథాలావంగా 'మేనేజరు కావలెను' అని బాక్స్ నంబర్ ప్రకటన చూడటమేమిటి? ఆ నెంబర్‌కి అప్లయ్ చెయ్యడమేమిటి? అంతకన్నా ఆశ్చర్యంగా ఏకంగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ వచ్చేయడమేమిటి... ఇదంతా కలా? నిజమా?

అదికూడా కాదు తనని ఆశ్చర్యపరిచింది. ఏ ఊరైతే తనకు జన్మనిచ్చిందో అదే ఊరు మళ్లా ఇపుడు పునర్జన్మ ఇవ్వబోతోంది.

ఆ క్షణంలోనే నిర్ణయించుకున్నాడు - అందని చందమామల కోసం ఆశగా చేతులుసాచి ఎదురుచూసేకంటే అక్కడొచ్చే ఆ కొద్దిపాటి జీతంతోనే అందరూ సర్దుకుపోవచ్చని.

ఇంక ఆలస్యం చెయ్యలేదు. ఉత్సాహంగా బయలుదేరాడు.

ఆ ఊళ్లో బస్సు దిగుతూనే చిత్రమైన అనుభూతికి లోనయ్యాడు.

ఆత్మీయుణ్ణి అకస్మాత్తుగా చూచిన ఆనందపారవశ్యంతో తబ్బిబ్బవుతూ స్వాగతిస్తున్నట్లుగా మామిడి తోపులోని చెట్లు తలలూపసాగాయి.

తన ఆగమన వార్తని ఊళ్లోకి చేరవేయడానికేమో ఓ పిల్లతెమ్మెర తనని స్పృశిస్తూ ఊరివైపుగా సాగిపోయింది.

కుశలమడిగే మిత్రునిలా రాళ్ళచెఱువు చిఱుగాలి అలలతో దరహాసం చేసింది.

ఊరి పొలిమేరలోనే తనకు ఆహ్వానం పలికింది-"జ్యోతి స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్"


## "పాఠకులు 'సెక్సు' కథలు తప్ప యింకేమీ చదవరు"

**ఈ ఆరోపణకి మీ సమాధానం ఏమిటి?** 10 వాక్యాల్లో రాసి - దాంతోపాటు మీ 'ప్యాన్' పోర్ట్ సైజు ఫొటో (యిష్టమైతేనే) జతచేసి, పేరు చిరునామా రాసి పంపండి - గడువు మార్చి 30 దాకా మాత్రమే! - వ్యక్తుల సంస్థల పేర్లు వదిలిపెట్టండి - మాకందిన జవాబుల్లో కొన్నింటిని ఎంపికచేసి వీక్లీలో ప్రచురిస్తాము! —— మీ "సమాధానాలలో" ప్రచురణ కానివాటిని త్రిప్పి పంపడం అసాధ్యం - కనుక ఉత్తర ప్రత్యుత్తరాలు వద్దని మనవి.

-ఎడిటర్

గేటునుండి భవనం వరకు వరుసగా రెండు ప్రక్కలా పెంచబడిన అశోక వృక్షాలు-మధ్యగా కంకరరోడ్డు-కాంపౌండ్ అంతటా రకరకాల క్రోటన్స్ - గూలాబి, మందార మొదలగు పూలమొక్కలతో ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

అక్కడ అడుగుపెట్టగానే ఏదో ఆత్మీయతాభావం అనంతాన్ని ఉక్కిరిబిక్కిరి చేయసాగింది.

నెమ్మదిగా డాబాలోనికి వెళ్ళాడు. అక్కడ ఓ గదిలో మిషన్లపై కొందరు కర్రలను బొమ్మలుగా మలుస్తున్నారు. ఇంకో గదిలో మరికొందరు నల్లటి ఛార్టులమీద ఈనెపుల్లలతోనూ, తాటాకు రేకులతోనూ 'అందమైన ప్రకృతి దృశ్యాలు' జిగురుతో అంటిస్తున్నారు.. మరోక ప్రక్క కొందరు వాటిని తాటాకుల బుట్టల్లో కాగితాల రద్దు మధ్య జాగ్రత్తగా పేక్ చేస్తున్నారు.

అక్కడ ఒక్కో అడుగు ముందుకు వేస్తుంటే ఆనందంతో గుండె జలదరిస్తోంది. 'నిండు పున్నమినాటి సముద్ర కెరటాల్లా' ఎదలో ఆనందతరంగాలు పెల్లుబుకుతున్నాయి.

“చూడు బాబూ దీని యజమాని ఎక్కడుంటారో కాస్త చూపెడతావా ?”

## అనంతం-

ఒక వర్కర్‌ని అడిగాడు.

ఆ వర్కర్ ఒక గదివైపు చూపించి తిరిగి తన పనిలో మునిగిపోయాడు.

గాలిలో తేలుతున్నట్లుగా ఆ గదిని చేరుకున్నాడు. లోనికి అడుగు వేయబోయేముందు ఎందుకో గుండె చిత్రమైన అనుభూతికి లోనయ్యింది.

ఒక్క అడుగు -

ఒకే ఒక్క అడుగు -

అవును తనిప్పుడు తన ఆశల సాఫల్యానికి, తన జీవిత గమ్యానికి ఒకే ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు.

తన తల్లి తనచుట్టూ నిర్మించుకొన్న ఆశల తీరానికి-

తమ్ముడు తనపై పెంచుకునే నమ్మకమనే శిఖరానికి-

కేవలం ఒకే ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు.

నెమ్మదిగా అడుగు లోనికి వేశాడు.

అంతే -

ద్వారం దగ్గర చప్పుడుకు తలతిప్పి చూసాడు యజమాని - కాదు నారాయణ -

“అన్నయ్యా” ఎన్ని యుగాల దూరాన్నో ఛేదిస్తున్నట్లుగా అరచి గబగబా వీల్ ఛైర్‌తో అనంతం దగ్గరకు వచ్చి అమాంతంగా అల్లుకుపోయాడు నారాయణ.

* * * * * *

చందనపు అగరుబత్తి సువాసన గదంతా మెత్తగా పరుచుకుంటోంది.

ఇన్నేళ్ళ ఎడబాటు అనే అగాధాన్ని గతమనే వంతెనతో దాటడానికి ప్రయత్నిస్తున్నాడు నారాయణ.

“అన్నయ్యా! నువ్వేమో ఏదైనా ఉద్యోగం వస్తేగానీ ఇంటికిరానని పట్టుదలతో ఇల్లు విడిచి వెళ్ళిపోయావు. నీకు ఉద్యోగం దొరకలేదనే దిగులుతో సగమైన అమ్మకు నీ ఎడబాటు మరింత దిగులు కలుగజేసింది. దాంతో మంచమెక్కిపోయింది. ఇంత నీకు తెలుసుకదా నేనో అవిటివాణ్ణి... ఇల్లెలా గడుస్తుంది?

అప్పటివరకు ఊసుపోతకు నేను చేసిన బొమ్మలన్నీ ఒక రోజు పెద్ద బజారు సెంటర్లో పెట్టాను.

నా అవిటితనం చూసి జాలేపడ్డారో? మన లేమితనం చూసి మనసులే కరిగాయో? కాక నిజంగానే నా బొమ్మలు



జీవితంలోని ఉద్రిక్తతలు
మిమ్మల్ని మందగొడిగా చేస్తున్నాయా?
జీవితం కష్టమైంది పనిలో ఉద్రిక్తత ఇంట్లో సమస్యలు మీ శరీరానికి హాని కల్పించే విధంగా మనసును మలుస్తాయి దీనితో నిస్పృహతో కూడిన మందగొడితనం, నిర్వీర్యం, మానసికంగా, శారీరకంగా అలసట, నిస్సత్తువ సంక్రమిస్తాయి కాని ఇప్పుడు ఈ సమస్యలన్నిటికి గట్టి మందు ఉంది "వైద్యనాథ్- విటా-ఎక్స్" కేవలం రోజూ రెండు మాత్రలు వేసుకోండి. మిమ్మల్ని చూసుకుని మీరే ఆశ్చర్యపడతారు
Baidyanath
VITA-EX

Baidyanath
VITA-EX
మరీమరీ చురుకుదనానికీ-శక్తికీ.
అన్ని ప్రముఖ మందుల షాపులలో దొరుకుతుంది
IVE/57/Tel


## రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్ పెన్‌తో రాయాలి కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫొటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి అనువాదాలు అనుసరణలు, కాపీ రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి ప్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి

కథల పరిశీలనకి 1–2 నెలలు, నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఆ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటె స్వంత చిరునామా కల తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన కవరు జత పరచి పంపాలి లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకి అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని "సంపాదకుడు ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003" అనే చిరునామాకి పంపాలి కవరు పైభాగంలో శీర్షిక పేరు రాయటం మంచిది

– సంపాదకుడు

వాళ్ళని ఆకర్షించాయో? సాయంత్రము య్యేసరికి చాలా బొమ్మలు అమ్ముడుపో యాయి.

అలా అనుకోకుండా నాకో ఆధారం దొరికింది. ఎలాగో అమ్మకి ఇంత గంజి పోయ గలుగుతున్నాను.

అదే సమయంలో ఒక రోజు.....

అవును ఆ రోజు ఇంకా నా కళ్ళముందు మెదులుతూనే ఉంది..." అంటూ చెప్పనారంభించాడు నారాయణ ఎదురుగా గోడకు వేలాడుతున్న లక్ష్మీదేవి, గణపతి పటాల మధ్యనున్న 'సీనరీ' వైపు చూస్తూ.

* * * * * * *

ఆ రోజు నారాయణకి తెలీదు మరి కొన్ని గంటల్లో తన జీవిత నౌక ఓ అనుకోని మలుపు తిరగబోతోందనీ, శిశిరం అంచుల్లో ఉన్న జీవితవనానికి వసంతం ఆసన్నమ యిందనీను.

సూర్యోదయంతోనే పనిముట్లను ముందే సుకొని ఓ కర్రని చేతిలోకి తీసుకున్నాడు నారాయణ.

ఏ బొమ్మను మలచాలనుకున్నాడో? ఏ ఆకృతి అతని చేతిలో జీవం పోసుకో నుందో? మరి-

చేతులు పనిచేసుకుపోతున్నాయేగాని ఏ ఆకారము అతనికి సంతృప్తి నివ్వలేకపోతు న్నాయి. అలా ఆచేతులు పనిచేసి చేసి అలసిపోయాయి. చేతిలో కర్ర క్రమంగా చిన్నదై పోయి అస్తిత్వం కోల్పోయింది. మరో ప్రక్క ఆ కర్ర రద్దు మాత్రం పేరుకుపోయింది.

చేతిలో పనిముట్లు ప్రక్కన పడేసి విశ్రాంతి తీసుకొంటున్నట్లుగా ఉండిపో యాడు. ఆలోచనలో మునిగిపోతూనే చేత్తో రద్దును అలా అలా పేరుస్తున్నాడు.

కొన్ని సెకన్లు నిముషాల్ని తరిమాయి. విసుగుతో ప్రక్కకు తిరగబోయిన నారా యణ కళ్ళు ఆశ్చర్యంలో వెడల్పయ్యాయి. యధాలాపంగా తనుపేర్చిన అరద్దే ఓ ఆకా రాన్ని సంతరించుకొంది.

అంతే-

కారు మె యిలుగప్పిన గగన సీమలో మెరిసిన శంపాలతలా తటిల్లున ఓ మెరుపు మెరిసింది నారాయణ బుర్రలో.

గబగబా పొక్కుంటూ లోనికి వెళ్ళి బొమ్మలను పేక్ చేయడానికని ఉంచిన ఓ అట్టలాంటి కాగితాన్ని, తుమ్మ జిగురును తీసుకువచ్చాడు.

ఏ జన్మలో ఎన్ని పగళ్ళు, ఎన్ని రాత్రులు ధారపోస్తే అబ్బిన కళా నైపు ణ్యమో, లేకే ఏ పూర్వజన్మ సుకృతఫ లమోగాని ఆనాడు ఆ చేతిలోకి అప్రయ త్నంగా వచ్చి నిలిచింది.

ఆ అట్ట పై తుమ్మ జిగురుతో కర్ర రద్దును అంటించసాగాడు.

ఓ కొండపై గుడిగోపురం- దాని ముందు కళ్యాణ మండపం- దాని ముందు చిరుగంటలతో ధ్వజస్తంభం- కొండపాదాలు కడుగుతున్నట్లుగా సాగే సెలయేరు- ఆ ఏటి కల్లవతల కొండల నడుమ తొంగి చూసే సూర్యుడు- అద్భుతమైన దృశ్యం ప్రాణం పోసుకుంది.

సరిగ్గా ఈ చర్యనంతటిని గమనిం చాయి రెండు కళ్ళు- ఎదురుగా ఉన్న ఇంటికిటికీలో నుండి. ఆ కళ్ళు ఓ బ్యాంక్ మేనేజరు రంగనాధ్‌గారివి.

* * * * * * * *

."...... అలా రంగనాధ్‌గారి ఆశీ ర్వాదంతో ప్రారంభమైన ఈ కుటీరపరి శ్రమ ఈనాడు ఈ స్థితికి చేరుకుంది.... అన్నయ్యా! ఇక్కడ ఇంత జరుగుతున్నా నీవు లేని లోటు మమ్మల్ని అనుక్షణం పీడి స్తూనే ఉంది. అమ్మ సంగతైతే మరి చెప్ప నక్కర్లేదు... రోజులో ఎప్పుడు చూసినా అమ్మ నోటి వెంట నీ మాటలే విన్పి స్తాయి. కానీ నువ్వెక్కడున్నావో తెలిస్తే కదా నీకు తెలియజేయటానికి? ఎప్పుడైనా నువ్వు నాకు పిల్లైనప్పుడు ఎంతో కొంత డబ్బు ఎం.ఒ. చేసే వాడివి. కానీ ఏ పోస్ట్ మాస్టర్ కేరాఫ్ కో ఉండేది నీ అడ్రసు. అయినా ఆశ చావక ఆ పోస్ట్ మాస్టర్‌కి వ్రాసినా నీ చిరునామా మాత్రం తెలి సేది కాదు.

ఓ ప్రక్క వ్యాపారం పెరుగుతోంది. ఆర్డర్లు పెరుగుతున్నాయి. బ్యాంకువారి సాయంతో కొత్త మిషన్లు కూడా వచ్చి చేరాయి. ఈ పనంతా నేను చూసుకో వడం కష్టమైపోతోంది. అందుకే మన బైపు మాస్టారి సాయంతో 'మేనేజరు కావలెను.' అని బాక్స్ నంబర్‌తో ప్రక టన ఇచ్చాను. అలా వచ్చిన దరఖాస్తులు చూస్తుంటే నీ దరఖాస్తు కనబడింది. అది చూచి మేము ఎంత సంతోషపడ్డామో మరి చెప్పలేను. అమ్మ ఆనందానికైతే ఆ రోజు నిజంగా ఆకాశమే పట్టలేదనిపించింది. వెంటనే బైపు మాస్టారి సాయంతో ఏకంగా నీకు అపాయింట్ మెంట్ ఆర్డరే పంపించేసాను. అలా అయినా నువ్విక్కడకు వస్తావనే ఆశతో-



## దేశాధ్యక్షుడి భార్య అలక

మన ఆడపడుచులు భర్త మీద అలిగో, వేరే కారణం చేతనో పుట్టింటికి వెళ్లటం, అది పది మందికి తెలిసి నొళ్ళు నొక్కుకోవటం మనకు ఎదురయ్యే అనుభవాలే. అవి శృతిమించితే పత్రి వార్తల్లో కెక్కవు. కాని ఒక దేశాధ్యక్షుడి భార్య అలిగిందంటే ఆ విషయం వార్తల్లో కెక్కకుండా ఎలావుంటుంది?-

అర్జెంటీనా అధ్యక్షుడి సతీమణి జులేమాయొ మా భర్తపై అలిగి భవనం వదిలేసి వచ్చిందట. అధ్యక్ష భవనంలో తన ప్రతి కదలికపై నిఘా తనను విపరీతంగా బాధిస్తోందని, తన జీవితం ముళ్ళ మీద వున్నట్లుందని ఆమె వాపోయిందట. ఇవన్నీ సర్దుకు పోదామన్నా తన భర్త చేసే 'చిలిపి' పనులు తనను యిబ్బందికి గురిచేస్తున్నా యంటోందామె. స్త్రీ వ్యామోహంలో పడి కొట్టు మిట్టాడుతున్న భర్తతో కాపురం చేసే కంటే తప్పు కోవటమే మంచిదనుకుని అధ్యక్ష భవనం నుంచి బయటకు వచ్చేసిందట. ఇన్నాళ్ళూ గుట్టుగా సంసారం చేసుకున్న మనిషి యిప్పుడిలా బయట పడిందంటే భర్తగారి వ్యవహారం బాగా ముదిరి పోయి వుంటుంది.

వింతేమిటంటే యీామె యిలా బయటకు రావటం యిదే ప్రథమం కాదట. గతంలో రెండుసార్లు విడాకు లిచ్చి పుచ్చుకున్నారట వీరిద్దరూ. మరిప్పుడు బయటకు వచ్చినామె మళ్ళీ వెళ్ళకుండా వుంటుందంటారా?

## గడుగ్గాయి గడియారం

దూర ప్రయాణాలు చేసేటప్పుడు డ్రయివర్లకు ఎంత మత్తుగా వుంటుందో చెప్పలేం నిద్ర ఆపుకునేందుకుగాను అనుభవజ్ఞులయిన డ్రయివర్లు అప్పుడప్పుడూ బళ్లు ఆపుచేసి కాస్తంత విశ్రాంతి తీసుకుంటూంటారు కానీ రైల్వే డ్రయివర్లు ఈ విధంగా చేయడానికి వీలుకాదు మరి రైలు డ్రయివర్లు నిద్రమత్తును ఆపుకోడానికి ఏం చెయ్యాలి? డ్రయివర్లు కాస్త ఏమరుపాటు ప్రదర్శించినా వందలాది ప్రాణాలు ప్రమాదంలో పడతాయి కదా. మాస్కోలోని రైల్వే ఇంజినీర్ల కేంద్రం శాస్త్రజ్ఞులు యీ చిక్కు సమస్యకు చక్కని పరిష్కారం కనిపెట్టారు.

రైలు డ్రయివర్ల నిద్ర పోగొట్టి లేపే అలార్మ్ గడియారాన్ని ఈ శాస్త్రజ్ఞులు రూపొందించారు ఈ యంత్రం డ్రయివర్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే వుంటుంది. నిద్ర పోకుండా నివారిస్తూనే వుంటుంది చర్మం తాలూకు విద్యుత్ నిరోధక స్పందనల్లో వచ్చే మార్పులను నియంత్రించే యీ యంత్రం, జోగుతున్న డ్రయివరుగారి చెవిలో కుయ్యి మంటుంది నిజానికి జరిగేదిదీ- మనిషి నిద్ర పోయేటప్పుడు విద్యుత్ నిరోధక స్పందనల్లో ఎగుడు దిగుడులు మారిపోతాయి అది ఈ యంత్రం దృష్టికి రావడంతోటే అలార్మ్ మోగిస్తుంది అప్పటికీ డ్రయివరు నిద్రమత్తును వదుల్చుకోలేకపోతే ఎనిమిది సెకన్ల తర్వాత ఆటోమేటిక్ బ్రేక్ పనిచేసి బండి ఆగిపోయేలా చేస్తుందీ గడుగ్గాయి గడియారం

---

ఇంకొక్క విషయం.... అన్నయ్యా ఇదంతా నీదే.... ఇక నుండి నువ్వే దీనికి యజమానివి. నేను ఇక మీదట ఇక్కడ కేవలం పనివాడ్ని మాత్రమే....." ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ చెప్పుకుపోతున్నాడు.

సరిగ్గా అదే సమయంలో కేరేజి తీస్కుకొని వచ్చింది లక్ష్మమ్మ.

"అమ్మా ఎవరొచ్చారో చూడు." ఆనందంతో చిన్న పిల్లాడిలా కేకవేస్తూ అన్నాడు నారాయణ.

ఒక్క క్షణం కుర్చీలో కూర్చుని ఉన్న వ్యక్తివైపు తేరిపార చూసింది.

అంతే! ఆమె మనసుపొరల నుండి ఓ ఉత్తుంగ తరంగంలా ఎగసిన వాత్సల్యపు వెల్లువ ఆమెను ఊపిరి తీసుకోనీయలేదు.

"బాబూ!" అంటూ ఝుంఝూమారుతంలా అనంతాన్ని చేరుకుంది.

"అనంతం... ఎన్నాళ్ళకు చూస్తున్నానురా నిన్ను. ...... ఇన్నాళ్ళకు ఈ అమ్మను చూడాలనిపించిందా? అయ్యో నా తండ్రీ ఎంతలా చిక్కిపోయావురా. .." ఆనందార్ణవపుటల లో తేలియాడుతూ ఆప్యాయంగా బుగ్గలు నిమర సాగింది.

### అనంతం.

అనంతానికి కళ్ళలో సన్నిటి కన్నీటి పొర- ఎందుకో అక్కడ ఇమడలేక పోతున్నాడు. మనసులో ఏదో మూల ఏదో కదలిక. ఆత్మన్యూనతా భావంతో మనసు గొంగళి పురుగులా ముడుచుకుపోతున్న భావన...

అంతవరకు తను ముచ్చటపడిన బొమ్మలే తనని వికృతంగా వెక్కిరిస్తున్నట్లు-

జీవితంలో చాలా భాగం ధారపోసి సంపాదించుకొన్న డిగ్రీ సమ్మెటగా మారి తలపై బలంగా మోదుతున్నట్లు- అనిపించసాగింది.

ఏ నందనాన్ని వెతుక్కుంటూ ఆశల్నీ కలల్నీ మోసుకొని ఇంతదూరం వచ్చాడో? ఆ ఆనందమే అడుగుపెట్టలేని కంటక వనంలా కనిపించసాగింది.

డిగ్రీ నమ్ముకొని ఎండమావులవెంట పరుగుతీసే అనుభవం-

ఖాళీపొట్టనొకచేత, పని చూపించలేని డిగ్రీ నొకచేత పట్టుకొని అరిగిన చెప్పులతో రోడ్లు కొలిచిన నిస్సహాయత-

నారాయణ కార్యదీక్షముందు సూర్యుని ముందు వెలవెలబోయే దీపం బుడ్డిలా తెలతెలబోతోంటే-

ఇదీ అని చెప్పలేని ఓ అయోమయపు స్థితిలో ఉన్నాడు.

అది తన అశక్తతపట్ల జాలితో కూడిన నిస్పృహో లేక తన కుటుంబం తనూహించుకున్నంత దుర్భర దారిద్ర్యంలో లేనందుకు ఎగసిపడే సంతోష తరంగమో మరి.

ఇంతకాలం తరువాత కలుసుకొన్న కొడుకుపై ఆ తల్లి కురిపిస్తున్న ప్రేమామృత ధార ఒకవైపు-

తమ్ముడి హృదయంలో పెల్లుబుకుతున్న మమతల వెల్లువ ఒకవైపు-

ఆ రెంటికీ నడుమ 'గానుగలోనూనె గింజ'లా నలిగిపోతున్న మనసుతో తను

కాలమెలా గడిచిందో తెలియదు. సూర్యుడు ఆ నాటి దినచర్యలో చివరిలైను కొచ్చేశాడు.

నారాయణ వర్కర్సుతో మాట్లాడుతున్నాడు.

లక్ష్మమ్మ రాకరాక వచ్చిన కొడుక్కి ఎన్నెన్నో చేసి పెట్టాలని ఇంటికి వెళ్లింది.

అనంతం బేగ్ అందుకొని నెమ్మదిగా ముందుకు అడుగులేశాడు.

ఉదయం తను చూసిన ముచ్చటపడిన గులాబీలు, మందారాలు, క్రోటన్స్.. అన్నీ..అన్నీ... వెనక్కి వెళ్లిపోయాయి.

గేటు దగ్గర నిలబడి ఒక్కక్షణం డాబావైపు చూశాడు. కళ్లలో గిర్రున నీరు తిరిగింది.

అంతే- జాంబవంతుని అంగలతో ఆ ప్రదేశాన్ని వదిలేశాడు.

అనంతం మనసు ఇపుడు 'దీర్ఘకాలం పోరాటం చేసి ఓడిపోయిన రాజు'లా నిర్వేదంగా ఉంది. 'జీవన సమరంలో అలసిపోయి కొత్తగా మారిన వేదాంతి' లా గానూ ఉంది.

అతనికిపుడు హాయిగా ఉంది. కొండంత బరువును దించుకున్నట్లు తేలికగానూ ఉంది.

భుజానికి వేలాడుతున్న బేగ్ తో సడుస్తున్నాడు అనంతం తనకే తెలియని జీవిత గమ్యం వెతుక్కుంటూ శూన్యంలోకి..... అనంతంలోకి.....